బొలెరో వాహనం ఢీకొని సీపీఐ నాయకుడు బాలిరెడ్డికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : బొలెరో వాహనం ఢీకొని సీపీఐ నాయకుడు బాలిరెడ్డికి తీవ్ర గాయాలైన సంఘటన మండల కేంద్రంలో అనంతపురం, అమరావతి హైవే రోడ్డుపై శనివారం జరిగింది. వివరాల్లోకి వెళితే సీపీఐ మండల అధ్యక్షులు బొల్లా బాలిరెడ్డి శనివారం ఉదయం బైక్ పై కూరగాయల కోసం బస్టాండ్‌కు వచ్చి తిరిగి వెళుతూ రోడ్డు దాటుతుండగా బొలేరో వాహనం ఢీకొంది. దీంతో బాలిరెడ్డి బైక్ పై నుండి ఎగిరి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం కంబం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రాధమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు. పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

కనిగిరిలో తుపాను నష్టాన్ని చంద్రబాబుకు వివరించిన ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : మిచౌంగ్ తుఫాను రైతులకు కలిగించిన నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించడానికి శనివారం పర్యారు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును కనిగిరి మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కలిశారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాల్లో ఇటీవల తుఫాను వల్ల నష్టపోయిన పంటల వివరాలను తెలియపరిచారు. మినుము, వరి, మిరప, పొగాకు, శనగ పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. ప్రభుత్వ వైఫల్యం వల్లే రైతులకు నష్టం జరిగిందని తెలిపారు.

ఎంపీ మాగుంట సహకారంతో రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-తాళ్లూరు : ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డిల సహాయ, సహకారాలతో మండలంలోని తురకపాలెం గ్రామంలో మెటల్ రోడ్డు నిర్మాణ పనులు శనివారం చేపట్టారు. ఇటీవల మిచాంగ్ తుఫాన్ కారణంగా తురకపాలెం హైస్కూల్ నుండి సాగర్ కాలువ వరకు గల 2 కిలోమీటర్ల మేర మెటల్ రోడ్డు పూర్తిగా ధ్వంసమై, గుంతల మయంగా తయారై పొలాలకు వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ నాయకులు, ప్రజలు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, ఆయన తనయులు యువ నాయకులు రాఘవరెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఈ రహదారి నిర్మాణానికి అయ్యే ఖర్చులను తమ సొంత నిధులతో అందించారు. దీంతో గ్రామంలో రెండు కిలోమీటర్ల మేర రహదారిని మట్టి పోసి, రోడ్డు పునః నిర్మాణం చేయించారు. దీంతో గ్రామస్తుల, రైతుల బాధలు తీరినట్లు అయింది. రోడ్డు పునః నిర్మాణ పనులకు సహకరించిన ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, యువ నాయకులు మాగుంట రాఘవరెడ్డిలకు గ్రామ వైసిపి నాయకులు, గ్రామస్తులు, రైతులు ధన్యవాదాలు తెలిపారు.

విహహ వేడుకల్లో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-వెలిగండ్ల : టీడీపీ మండల ఉపాధ్యక్షులు, కంకణంపాడు గ్రామ వాస్తవ్యులు బొప్పరాజు లక్ష్మీనారాయణ కుమార్తె వివాహ నిచ్చితార్థ వేడుకలలో వెలిగండ్ల టీడీపీ నాయకులు మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి జిల్లా పార్టీ అధికార ప్రతినిధి గౌదకట్ల హరి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సీ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు కసునూరు మౌలాలి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, వెన్న రమణారెడ్డి, చందా బాలకాశిరెడ్డి, బొబ్బ తిరుపతిరెడ్డి, బొబ్బ భూపాల్ రెడ్డి, రైతు కార్యదర్శి పోకల పుల్లారెడ్డి, నాసరయ్య, కొటికల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

బాబుకు షూరిటి భవిష్యత్ గ్యారంటీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 2024లో ఎమ్మెల్యే అయితే హనుమంతుని పాడు మండలంతో పాటు కనిగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలు అభివృద్ధి చెందుతాయని హనుమంతుని పాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం హనుమంతునిపాడు మండల పరిధిలోని హనుమంతాపురం, పెద్ద గొల్లపల్లి ఎస్సీ కాలనీ నందు బాబుకు షూరిటి - భవిష్యత్తుకు గ్యారెంటీ మెనీ పెస్టో పై ప్రచారంలో భాగంగా గ్రామాలలో ప్రసారం చేస్తూ ఇంటింటికి తిరుగుతూ సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ మెనీఫెస్టో భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందన్నారు. యోహాన్, దీప్తి మరియు తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

వెంకటరత్నంను పరామర్శించిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : స్థానిక ఆదిత్య విద్యాసంస్థల కరస్పాండెంట్ గద్దం వెంకటరత్నంను శనివారం ఒంగోలులో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పరామర్శించారు. వెంకటరత్నం ఇటీవల కొంత అస్వస్థతకు గురై ఒంగోలులో మెరుగైన వైద్యం చేయించుకుని ఆరోగ్య వంతులుగా ఉన్నారని విషయం తెలుసుకున్న దారపనేని వెంకటరత్నంను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ల సలహాలు సూచనలతో ఎప్పటికప్పుడు మెడిసిన్స్ తీసుకుంటూ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు కృషి చేయాలని దారపనేని తెలిపారు. మిరియం సుబ్బ రాయుడు, నూతంగి నరసింహారావు, నూతంగి లక్ష్మీనారాయణ పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఎస్సైను కలిసిన టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు రామయ్య

విశాలాంధ్ర-పీసీపల్లి : ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన పీసీపల్లి ఎస్సై జి కోటయ్యను టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పలు విషయాలు చర్చించిన అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. రామయ్య వెంట మండల టీడీపీ నాయకులు ఉన్నారు.

ఇళ్ల పట్టాలు ఇస్తేనే 2024 ఎన్నికల్లో పోటీ చేస్తా..

- కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి పనిచేస్తేనే పోటీ చేస్తా
- ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేశా, నాకు పదవులు ముఖ్యం కాదు
- రాజకీయాల కోసం అప్పులు చేశానే తప్ప సంపాదించి లేదు
- మాజీ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు : ఇళ్ల పట్టాలు ఇస్తేనే 2024 ఎన్నికల్లో పోటీ చేస్తా, ప్రతిపక్ష పార్టీ పని చేసినటువంటి రీతిగా వైసీపీలో కార్యకర్తల పనిచేయడం లేదని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని మనస్థాపానికి గురయ్యారు. స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో అన్న సినిమా ఆడియో ఫంక్షన్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన బాలినేని ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలు, ప్రజలు ప్రోత్సాహం ఉంటేనే గాని 2024వ సంవత్సరపు ఎన్నికలలో పోటీ చేస్తానన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రి పదవి అనుభవించను నాకేం పెద్ద కోరిక ఏమి లేదన్నారు. తాను రాజకీయాలు చేసేది ప్రజల కోసం, కార్యకర్తల కోసం మాత్రమేనని, అప్పులు చేసి రాజకీయాలు చేస్తున్నాను. సంపాదించింది ఏమీ లేదన్నారు. మహా అయితే ఆస్తులు పోతాయి అంటూ భావోద్వేగంగా మాట్లాడారు. తెలంగాణలో ఎన్నికలు జరిగే సమయంలో కాంగ్రెస్ పార్టీ వస్తుందని ముందుగానే ఊహించానని ఈ సందర్భంగా తెలియజేశారుఅనంతరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హృదయపూర్వకంగా పని చేస్తేనే తప్ప నేను పోటీ చేస్తా లేదంటే 2024 ఎన్నికల్లో పోటీ చేయనన్నారు. ప్రకాశం జిల్లాలో నా గురించి పలు రకాలైనటువంటి ప్రచారాలు జరుగుతున్నప్పటికీ 2024 వ సంవత్సరం ఎన్నికల్లో పోటీ చేస్తే ఒంగోలులోనే పోటీ చేస్తానన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కనీసం ఓటర్ లిస్టు వెరిఫికేషన్ ప్రక్రియ సరిగా చేయకపోవడం నాకెంతో బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రబాబు నాయుడును కలిసిన ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును బాంట్లలో శనివారం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజక వర్గంలో టీడీపీ జెండాను ఎవరు వేయాలని సూచించినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించినట్లు తెలిపారు. గ్రామస్థాయి నుంచి ప్రతి టీడీపీ కార్యకర్తకు భరోసనిస్తూ పార్టీ బలోపేతానికి అందర్నీ కలిసికట్టుగా పనిచేసి, నియోజకవర్గంలో టీడీపీ అత్యధిక మెజార్టీ సాధించే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పై ఉందని తెలియజేయజేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి టీడీపీ కార్యకర్తకు, టీడీపీ శ్రేణులకు న్యాయం జరిగేలా చూసే బాధ్యత పార్టీ తీసుకుంటుందని చెప్పడం జరిగిందన్నారు. జగన్ అరాచక పాలనను వ్యతిరేకిస్తూ వైసీపీని వీడి టీడీపీలో చేరిన జడ్పీటీసీ బుడతా మధుసూదన్ యాదవ్, మాజీ సర్పంచ్ రామకృష్ణ యాదవ్ లను ఆయన అభినందిస్తూ రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తు ఉంటుందని,పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈయన వెంట జడ్పిటిసి బుడత మధుసూదన్ యాదవ్, ఆది మూర్తి పల్లి మాజీ సర్పంచ్ చెన్నుబోయిన రామకృష్ణ యాదవ్ తదితరులు ఉన్నారు.

సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ప్రభుత్వ వసతి గృహాన్ని పరిశీలిస్తున్న జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి కైపు

విశాలాంధ్ర-తాళ్లూరు : ఇందిరా కాంగ్రెస్ జాతీయ నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రమైన తాళ్లూరులోని ఎస్సీ ప్రభుత్వ వసతి గృహం వద్ద ప్రకాశం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి కైపు వెంకటకృష్ణారెడ్డి నిర్వహించారు. వసతి గృహంలోని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేశారు. అనం తరం ప్రభుత్వ వసతి గృహాన్ని పరిశీలించి వసతి గృహంలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మెనూ ప్రకారం భోజన పదార్థాలు అందించాలని వార్డెన్‌కు సూచించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కైపు వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ పేదలకు, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలకు, పేద రైతులకు కాంగ్రెస్ పార్టీ దేశంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను గురించి గుర్తు చేసుకున్నారు. సోనియా గాంధీ నాయకత్వంలో యువ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల నాయకత్వంలో రాబోయే రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారం హస్తగతం చేసుకుంటుందని బడుగు, బలహీన, మైనార్టీ, పేదలకు న్యాయం చేసే రోజులు ముందున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దేసు చలపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

మాదాల నారాయణస్వామి ఆశయాల కోసం పోరాడుదాం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : కేంద్ర కమిటీ సభ్యులు అమరుడు కామ్రేడ్ మాదాల నారాయణస్వామి ఆశయం మైన సమసమాజ స్థాపన కోసం విప్లవ శక్తులు ఐక్యంగా ప్రతిఘటన పోరాటం చేద్దామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ మోహన్ పిలుపునిచ్చినారు మండలంలోని మైనంపాడు గ్రామ గుండ్ల వాగు నారాయణస్వామి స్థూపం వద్ద శనివారం 10వ వర్ధంతి వేడుకలు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ వర్ధంతి సభకు అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జెండాను ఆర్ మోహన్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా నాయకులు వై వి కృష్ణారావు మాదాల కోటయ్య స్తూపానికి ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ భారతి లెక్చరర్ సిహెచ్ శ్రీనివాసులు పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆర్ మోహన్ మాట్లాడుతూ దేశంలో హిందుత్వ పాసిస్ట్ శక్తులు అధికారానికి రాగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకరించి దేశ ఆర్థిక వ్యవస్థను అంబానీ ఆదానిలకు తాకట్టు పెట్టారని అన్నారు, మేము అధికారానికి రాగానే రైతాంగానికి మంచి రోజులు వస్తాయని చెప్పిన నరేంద్ర మోడీ దేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు సిద్ధమయ్యారని అన్నారు. ఏపీలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్ సబ్సిడీలను రద్దుచేసి వ్యవ సాయ మోటార్లకు మీటర్లు బిగించిన నాలుగు సంవత్సరాలలో 1262 మంది రైతాంగం ఆత్మహత్య చేసుకున్నారని వారిలో కౌలు రైతులు 456 మంది ఆత్మహత్య చేసుకున్నారని విమర్శించారు. అందువల్ల రైతులు కూలీలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ జాలయ్య, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్ రాజశేఖర్, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు టి వెంకట్రావు పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ సిసింద్రీ బాబు పివైఎల్ జిల్లా నాయకులు సిహెచ్ తిరుమలరావు, టి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 45 కేసులు పరిష్కారం

సమస్యలను పరిష్కరిస్తున్న జడ్జి భారత్‌చంద్ర

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.కనిగిరి కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 45 కేసులు పరిష్కారం అయినట్లు జూనియర్ సివిల్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.భరత్ చంద్ర తెలిపారు.సంవత్సరం కిందట కుటుంబ కలహలతో కేసులు పెట్టుకొని విడిపోయిన భార్యాభర్తలు లోక్ అదాలత్‌లో ఇరువురు రాజీ పడి పడ్డారు. దంప తులు మాట్లాడుతూ లోక్ అదాలత్ వలన మా కుటుంబానికి మేలు జరిగినదని, సమస్యలకు పరిష్కారం చూపి మా కుటుంబాన్ని కలిసి ఉండేటట్లుగా చేసిన కోర్టువారికి, పోలీస్ వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా క్రిమినల్ కేసులు 41, సివిల్ కేసులు1, భరణం కేసులు 3 ఇరువర్గాల వారిని రాజీ కుదిర్చి పరిష్కరించినట్లు జడ్జి తెలిపారు.కక్షలు, కార్పణ్యాలకు వెళ్లకుండా రాజీ మార్గంలో వెళ్లి రాజ మార్గాన్ని అనుసరించాలని జడ్జి కె.భరత్ చంద్ర సూచించారు. చిన్న పొరపాటు క్షణికావేశం కారణంగా గొడవలు, మనస్పర్థలు పెట్టుకొని కేసులు దాకా వెళ్ళి కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని వృథా చేసుకోవడమే కాకుండా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, ప్యానల్ న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది ఉన్నారు.

బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల పెన్షన్ రివిజన్ చేయాలి

కార్యక్రమంలో మాట్లాడుతున్న బిఎస్ఎన్ఎల్ ఇయు నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : అఫిలియేటెడ్ ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ అసోసియేషన్ 20వ వార్షిక మహాసభ స్థానిక మల్లయ్య లింగం భవనంలో శుక్రవారం ఉదయం జరిగింది. ఈ మహాసభకు ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ వెల్ఫేర్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సర్కిల్ సెక్రటరీ డి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెన్షన్ రివిజన్ గురించి న్యూఢిల్లీ కేసులో అనుకూలమైన తీర్పు వచ్చినందున, కేంద్ర ప్రభుత్వం వెంటనే బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ తక్షణమే రివిజన్ చేయా లని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర సర్కిల్ ప్రెసిడెంట్ కె. ఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై జరుగుతున్న పోరాటంలో ప్రకాశం జిల్లా యూనియన్ నాయకులు సభ్యుల పాత్ర గణనీయమైనదని భవిష్యత్తులో ఇలానే సంఘటితంగా పోరాడమని ఆయన పిలుపునిచ్చారు. ఈ మహాసభకు సంబంధించి కార్యదర్శి నివేదికను అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి బ్రహ్మానంద రెడ్డి, జమా ఖర్చులు వివరాలను కోశాధికారి పి తిరుపతి స్వామి సభకు సమ ర్పించారు. కే.అంజయ్య ఈసభకు కోఆర్డి నేటర్‌గా కే అంజయ్య వ్యవహరించారు. ఈ సందర్భంగా జరిగిన మహాసభలో ఒంగోలు టెలిఫోన్ ఎక్స్చేంజ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ షేక్ అజీర్, అసోసియేషన్ వివిధ జిల్లాల కార్య దర్శులు రామ్మోహన్ రావు, సూర్యనారాయణ, షేక్ అబ్దుల్ రవూఫ్, తదితర నాయకులు పాల్గొని ప్రసంగించారు. 20 సంవత్సరాల క్రితం పదవీ విరమణ చేసిన బిఎస్ ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా శాఖ నూతన అధ్యక్షులుగా ఆర్ నాగేశ్వరరావు కార్యదర్శిగా బి. బ్రహ్మానంద రెడ్డి, కోశాధికారిగా పి తిరుపతి స్వామి, సహాయ కార్యదర్శిగా మిడసల మల్లికార్జునరావు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

గ్రూప్ 2 నోటిఫికేషన్ విడుదల హర్షనీయం

కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్ర ప్రభుత్వం 897 గ్రూప్- 2 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయటంపై కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి శనివారం హర్షం వ్యక్తం చేశారు. నిరుద్యోగులు ఉద్యోగాల భర్తీకి ఎదురు చూస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ఉద్యోగాలు నోటిఫికేషన్ విడుదల చేయటం సంతోషించే విషయం అన్నారు. గ్రూప్ 2 నోటిఫికేషన్‌లో 114 డిప్యూటీ తహసిల్దార్ 150 మున్సిపల్ కమిషనర్ల పోస్టులు నాలుగు సబ్ రిజిస్టర్ 16 అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ 28 పోస్టులతో పాటు 59 శాఖల్లో 331 ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఉన్నాయన్నారు. నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు 566 వైసీపీ ప్రభుత్వం భర్తీ చేయనున్నదని తెలిపారు. కావున నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగాలను సాధించాలని కోరారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-కంభం : కంభం పట్టణం లోని స్థానిక అర్బన్ కాలనీలో శని వారం ఉదయం 4 గంటలకు పేదలకు పంచవలసిన బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా, కంభంలోని కొంతమంది మీడియా మిత్రులు అటుగా వెళుతున్న బియ్యాన్ని గమనించి చరవాని ద్వారా సివిల్ సప్లయ్ డి టి. ప్రసాద్ కు సమాచారం ఇవ్వగా హుటాహుటిన వచ్చి రేషన్ బియ్యంతో ఉన్న బోలేరో ఏపీ 39 యు స్ 7026 నంబర్ గల వాహనాన్ని అదుపులోకి తీసుకొని,అందులో 16 బియ్యం బస్తాలను నేరుగా కంభం లోనీ రేషన్ గోడౌన్ కు తరలించి, బొలేరో వాహన డ్రైవర్ని విచారించగా గిద్దలూరులోని నారాయణ అనే వ్యక్తి అక్రమంగా ప్రభుత్వానికి సంబంధి ంచిన రేషన్ బియ్యం ను సరఫరా చేస్తున్నాడని తెలిపాడు. అలాగే గోడౌన్ డిటి. ప్రసాద్ కేసు నమోదు చేసి, పై అధికారులకు మరియు జాయింట్ కలెక్టర్ కు సమాచారం అందించారు.

చదలవాడలో బారికేట్ చోరీ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని జాతీయ రహదారి వెంబడి వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు పోలీసుల ఏర్పాటు చేసిన బారికేట్లను సైతం దొంగలు చాకచక్యంగా దొంగిలిస్తున్నారు. శుక్రవారం వేకువ జామున జరిగిన ఈ ఘటన గురించి ప్రత్యక్ష సాక్షి ఒకరు విశాలాంధ్రకు తెలియజేశారు. చదల వాడలో చెరువునీరు రోడ్డుపైకి రావడంతో పోలీసులు రోడ్డుకు ఇరువైపుల బారికేట్లు ఏర్పాటు చేశారు. శుక్రవారం వేకువజామున 2.10 గంటల సమయంలో ఓ వ్యక్తి ఈ బారికేటును చాకచక్యంగా ద్విచక్రవాహనానికి కట్టుకొని చీర్వానుప్పలపాడు మీదగా అమ్మనబ్రోలు వైపు వెళ్లాడు. పోలీసులు ఆ వైపు నిఘా కెమెరాలు సైతం ఏర్పాటు చేశారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

పేకాట శిబిరం వద్ద ఎస్సై మహేష్ కుమార్

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని నడిమిపల్లి గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురిని వెలిగండ్ల ఎస్సై మహేష్ కుమార్ సమాచారం అందుకొని పేకాట శిబిరంపై దాడి చేసి ఆడుతున్న పేకాట రాయలను పట్టుకొని వారి వద్ద ఉన్న నగదు 3890 రూపాయలు ఆటలో ఆడుతున్నట్లు ఎస్సై మహేష్ కుమార్ శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబులు భాష, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

20 కేజీల గంజాయిని స్వాధీనం

విశాలాంధ్ర-త్రిపురాంతకం: త్రిపురాంతకం మండల పరిధిలో 20 కేజీల గంజాయిని స్థానిక పోలీసులకు స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక వ్యక్తి 20 కేజీల గంజాయిని ట్రావెల్ బాగ్‌లో రాజమండ్రీ నుండి కర్నూలు వైపుగా బెంగళూర్ వెళ్తున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు దూపాడు సమీపంలో ఆర్టీసి బస్ ను స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం.

పట్టా భూములలో మట్టిని అపహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పామూరు : పట్టా భూములలో జాతీయ రహదారి కాంట్రాక్టర్లు మట్టిని అపహరించు కొని పోతున్నారని ఇనిమర్ల గ్రామానికి చెందిన చింతమరెడ్డి బాలిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇనిమెర్ల గ్రామ జాతీయ రహదారికి పక్కనే ఉన్న నా భూమిలో నా అనుమతి లేకుండా యంత్రాల ద్వారా మట్టిని తొలచి తరలిస్తున్నారని బాలిరెడ్డి తెలిపారు. నా పొలములో అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న జాతీయ రహదారి నిర్మాణ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని బాలిరెడ్డి ప్రభుత్వాన్ని కోరుచున్నారు.

ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం



విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం యువతకు మంచి అవకాశమని మండల ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. ఆడుదాం ఆంధ్ర పేరుతో ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త క్రీడా టోర్న మెంట్ గురించి శనివారం ఎంపీపీ సావిత్రి మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో ఫిజికల్ ఫిట్నెస్ సరిగా ఉండటం లేదని ఆడుదాం ఆంధ్ర యువతకు మంచి అవకాశమని టోర్నమెంట్‌లో 12 కోట్ల రూపాయల ప్రైజ్ మనీ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.

మానవతా సంస్థకు బాడీ ఫ్రీజర్ వితరణ

విశాలాంధ్ర-పామూరు : మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు దాతలు అంది స్తున్న చేయూత అభినందనీయమని ఆ సమస్త అధ్యక్ష కార్యదర్శులు కల్లూరి రామిరెడ్డి, మాజీ సర్పంచ్ దర్శి వెంకట మనోహర్ ప్రసాద్‌లు అన్నారు. కువరికుంట పాడు మండలం పెద్దిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన పచ్చవ లక్ష్మయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు పచ్చవ పెద్ద వెంగయ్య, చిన్న వెగయ్య, భూమయ్యలు మానవత స్వచ్ఛంద సంస్థకు బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను శనివారం అందజేసారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మానవతా సంస్థ ఏర్పడిన అనంతకాలంలోనే ప్రజల మన్నులను పొందుతూ దాతల సహకారముతో సేవలను విస్తృత పరుస్తున్నదన్నారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-గిద్దలూరు : శనివారం దేశవ్యాప్తంగా జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా గిద్దలూరు కోర్ట్ ఆవరణ నందు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్ వల్ల ఇరు వర్గాల వారికి సమన్యాయం జరుగునని మరియు డబ్బు, సమయం ఆదా అవుతుందని తెలియ జేశారు. ఈ లోక్ అదాలత్ లో మొత్తం కేసులు 126 పరిష్కరించబడినవి. సివిల్ కేసులు 4 క్రిమినల్ కేసులు 113, బి.యస్.ఎన్.ల్ కేసులు 9 పరిష్కరించబడినది..ఈ లోక్ అదాలత్ లో బెంచి సభ్యులుగా జి.ఆనంద్ కుమార్, ఎం.పిచ్చయ్య న్యాయ వాదులు ఉన్నారు. సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ టి. శ్రీనువాసులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యస్.కె.యాసిన్ భాష, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు పాల్గొన్నారు. అదే విధంగా ఎక్కువ కేసులు పరిష్కరించడానికి కృషి చేసిన పోలీస్ సిబ్బందిని జడ్జి అభినందించారు.

బాబుకు షూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : కనిగిరి నియోజక వర్గ టీడీపీ ఇన్చార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 2024లో ఎమ్మెల్యే అయితే హనుమంతునిపాడు మండలంతో పాటు కనిగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాలు అభివృద్ధి చెందుతాయని హనుమంతునిపాడు టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మరియు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం హనుమంతునిపాడు మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలో బాబుకు షూరిటి - భవిష్యత్తుకు గ్యారెంటీ మేనీ పెస్టో పై ప్రచారంలో భాగంగా గ్రామాలలో ప్రసారం చేస్తూ ఇంటింటికి తిరుగుతూ గాయం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ టీడీపీ మెనీఫెస్టో భవిష్యత్తుకు భరోసా కల్పిస్తుందన్నారు.

శోభాయమానంగా శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం

శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవంలో పాల్గొన్న మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శ్రీ హరిహర సుత అయ్యప్పస్వామి అభిషేకాల కార్యక్రమం శనివారం ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు, శ్రీమతి శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు, కుటుంబ సభ్యులు, శిద్దా పాండు రంగారావు దంపతులు,శిద్దా సుధాకర్ దంపతులు క్షేత్రంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరిహర క్షేత్రంలో అయ్యప్ప స్వామి అభిషేకంలో భాగంగా శనివారం ఉదయం శ్రీ అయ్యప్పస్వామి వారికి మహా గణపతి పూజ,గంగ పూజ, మండపారాధన మహా న్యాసక పఠనం,ఆదిత్యాధి నవగ్రహ పూజ అనంతరం అయ్యప్పస్వామి వారికి అభిషేకాలు,అష్టోత్తర పూజలు, పుష్పాలతో అలంకరణ, స్వామి వారికి నివేదన, మంగళ హారతులు, మంత్ర పుష్పం, అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శిద్దా రాఘవరావు, శ్రీమతి శిద్దా లక్ష్మీ పద్మావతి దంపతులు, శిద్దా పాండురంగారావు దంపతులు, శ్రీ అయ్యప్ప స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు శ్రీ అయ్యప్పస్వామి వారిని, మంగళ వాయిద్యాల వేద మంత్రాలతో స్వామి వారిని అంతరాలయానికి చేర్చి విశేష పూజలు నిర్వహించి మహా హారతులు సమర్పించారు. శ్రీ హరిహర క్షేత్రంలో అభిషేకాలు సందర్భంగా సకల దీక్షా స్వాముల అయ్యప్ప శరణు ఘోషలతో హరిహర క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నేలకొంది శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అట్టహాసంగా అయ్యప్పస్వామి నగరోత్సవం :-

మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం వీనుల విందుగా, కమనీయంగా సాగింది.ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి నగరోత్సవం పునస్కరించుకొని ఊరేగింపు రథాన్ని అత్యంత సుందరంగా అలంకరించారు. విశేష పూలు, విద్యుత్ దీపాలతో స్వామి వారి రథం సర్వాంగ సుందరంగా అలంకరిం చారు. శిద్దా రాఘవరావు దంపతులు, టీటీడీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ దంపతులు శిద్దా కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించి నగరోత్సవం లాంఛనంగా ప్రారంభించారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తులతో జ్యోతి ప్రదర్శన నగరోత్స వానికి ప్రత్యేక శోభను తెచ్చింది.సర్వ దీక్షా స్వాములు, గురు స్వాములు నగరోత్సవంలో పాల్గొని శ్రీ అయ్యప్పస్వామి భజనలు, కీర్తనలను భక్తిపారవశ్యం ఆలపించారు.మంగళ వాయిద్యాలు, కీర్తనలతో శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం ఆద్యంతం భక్తి శ్రద్ధలతో జరిగింది. చీమకుర్తి ప్రధాన రహదారి వెంట మహిళలు శ్రీ అయ్యప్పస్వామి వారికి కొబ్బరికాయలు కొట్టి అయ్యప్పస్వామి హారతులు అందుకొన్నారు. అయ్యప్పస్వామి నగరోత్సవంలో సర్వ దీక్షా స్వాములు, మహిళా భక్తులు, చీమకుర్తి పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసం వరకు సాగింది శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలసి జ్యోతి ప్రదర్శనలో పాల్గొన్న చిన్నారులకు, భక్తులకు, స్వాములకు ప్రత్యేక ప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో శిద్దా కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, చీమకుర్తి పరిసర ప్రాంతాలను చెందిన సర్వ దీక్షా స్వాములు, వాసవి మహిళలు, చీమకుర్తి కి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

సింగరాయకొండలో యువకుడి పై కత్తితో దాడి

విశాలాంధ్ర-సింగరాయకొండ : సింగరాయకొండలో పాతకక్షల నేపథ్యంలో యువకుడును గొంతు కోసిన సంఘటన శనివారం చోటు చేసుకుంది పోలీసులు తెలిపిన వివరాల మేరకు స్థానిక బాలుర ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న ఆడుతా ఆంధ్ర క్రికెట్ పోటీల్లో క్రీడలను చూడటానికి వచ్చిన మూలుగుంటపాడు గ్రామానికి చెందిన మిరియం శ్రీకాంత్ యువకుడును ఊళ్ళపాలెంకు చెందిన కొల్లసాయి అను యువకుడు మద్యం తాగి కత్తితో మెడకోసిన సంఘటన జరగడంతో ఒక్కసారిగా ప్రాంగణమంతా భయాందోళన గురయ్యారు. దీనికి ప్రధాన కారణంగా గతంలో పసుపులేటి రవితేజను జాతీయ రహదారిపై హత్య చేయగా కేసులో ఉన్న ముద్దాయిని పాత కక్షలు నేపథ్యంలోనే ఈ సంఘటన జరిగిందని పోలీసులు భావిస్తున్నారు. క్షతగాత్రుని ఒంగోలు రిమ్స్‌కు తరలిం చగా నిందితుడు పరారీలో ఉన్నాడని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని జరుగుమల్లి ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

బహిరంగ మద్యం వల్లే నేరాలు పెరుగుదల :- సింగరాయకొండలో బహిరంగంగా మద్యం సేవించడం వల్లే యువకులు మద్యం మత్తులో కత్తులు తీసుకొని హల్చల్ చేస్తున్నారు. శని వారం కళాశాల ప్రాంగణంలో జరిగిన సంఘటనలో అక్కడేమద్యం సేవించి హత్యాయత్నానికి పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు. పాత కక్షలు నేపథ్యంలోనే గతంలో సైతం మద్యం తాగి స్థానిక బస్టాండ్ సెంటర్లో కత్తులతో హల్చల్ చేశారు పోలీసులు బహిరంగంగా మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకోకపోవడంతో ఈ సంఘటన జరుగుతున్నాయని విమర్శకులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా మద్యం షాపుల వద్ద బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు.

గాయంతో యువకుడు

రహదారి నిర్మాణం విషయంలో అపోహలు వద్దు

- మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

విశాలాంధ్ర-కనిగిరి : దశాబ్దాల కాలంగా అధ్వానంగా ఉన్న కాశీపురం- తుమ్మకుంట రహదారికి ఎట్టకేలకు మోక్షం లభించింది. పంచాయతీరాజ్ శాఖ ద్వారా తారు రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్న తరుణంలో గ్రామస్తులు తమ సొంత స్థలాలు కొంతమేర రహదారి నిర్మాణం వల్ల కోల్పోవలసి వస్తుందని, రహదారి నిర్మాణ విషయంలో సందేహాలు వ్యక్తం చేస్తూ, పనులను నిలిపివేయాలని చూశారు. విషయం తెలుసుకున్న కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ ఆ ప్రాంతానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు లేవనెత్తిన పలు సందేహాలను మున్సిపల్ చైర్మన్ నివృత్తి చేశారు. రహదారి నిర్మాణం సందర్భంగా ఏ ఒక్కరిది గజం స్థలం కూడా ఆక్రమణకు గురి కాదని, ఈ విషయంలో సందేహాలు అవసరంలేదని స్థానిక ప్రజలకు భరోసా కల్పించారు. ఎన్నో ఏళ్లుగా పడుతున్న ఈ ప్రాంత ప్రజలు రహదారి సౌకర్యం లేక పడుతున్న ఇబ్బందులను శాసన సభ్యులు బుర్ర మధుసూదన్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి, నిధులు రాబట్టి,రహదారి నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని. ఈ రోడ్డు పూర్తి అయితే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు దాసరి మురళి మన్సూర్ స్థానిక నాయకులు మాలకొండ రెడ్డి కోటిరెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గర్భవతులు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలంటే గర్భవతులు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని వైద్యాధికారి సిహెచ్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండలంలోని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ప్రధానమంత్రి మాతృత సురక్ష కార్యక్రమంలో గర్భవతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి అదనపు పోషకాహారం తీసుకోవాలన్నారు. గర్భవతులు కాన్పు అయ్యేంతవరకు పోషకాహారం తీసుకుంటేనే తల్లి బిడ్డ క్షేమమని, లేనిచో గర్భవతి రక్తహీనతకు లోనయి తల్లి బిడ్డకు ప్రమాదమని వైద్యాధికారి చెప్పారు. గర్భవతి ఆసుపత్రిలోనే కాన్పుకు ఆషాలు ,ఏఎన్ఎంలు, సూపర్వైజర్ సహకరించాలన్నారు. అనంతరం గర్భవతులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ డి వెంకటరావు, హెచ్ వి కే ఏ రాజు, హెల్త్ సూపర్వైజర్ సిహెచ్ నాగేశ్వరరావు, ఏ అంజమ్మ, సిహెచ్ఓ వి కిరణ్, వి రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం మొలకెత్తకుండా ఉప్పు ద్రావణాన్ని పిచికారిచేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : మిచౌంగ్ తుఫాను ప్రభావంతో పంటకు వచ్చిన వరి నేలవాలిందని వరి విత్తనం మొలకెత్తకుండా ఉండాలంటే వరి పనలపై ఉప్పునీటి ద్రావణాన్ని చల్లినట్లయితే మొలకెత్తకుండా ఉంటాయని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు. మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో శనివారం కంది, వరి, పెసర, సెనగ పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరి పంటలో 25 కేజీల గుల్ల ఉప్పు ద్రావణం ఎకరాకు చల్లుకోవాలని తెలిపారు. దానివలన వరి ధాన్యం మొలకెత్తకుండా ఉంటుందని తెలిపారు. పొలంలో ఉన్న మురుగు నీటిని ఎప్పటికప్పుడు బయటకు పంపాలన్నారు.

యర్రబాలెంలో అభివృద్ధి పనులు ప్రారంభం

పనులకు కొబ్బరికాయ కొడుతున్న ప్రజాప్రతినిధులు..

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక యర్రబాలెంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శంకు స్థాపన శనివారం జరిగింది. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో రూ.10 లక్షలు మంజూరవగా వాటితో సైడు కాలువలు నిర్మించేందుకు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఆదర్శ గ్రామానికి అవసరమైన అన్ని పనులు చేసి అభివృద్ధి చేస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు నూనె వెంకటరెడ్డి, బత్తుల వెంకట సుబ్బయ్య, గుంటు పోలయ్య, తాల్లూరి నాగేష్, ముజాయిద్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరాన్ని వినియోగించుకోండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : జననీ చారిటబుల్ ట్రస్ట్, ప్రకాశం జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు శంకర కంటి ఆసుపత్రి సంయుక్త సహకారంతో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నేడు 10.12.23 ఆదివారం మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం జరుగును. కనిగిరి అమరావతి గ్రౌండ్స్ లో ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకు జరుగుతుందని మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరంలో ప్రజలందరూ పాల్గొని మీ కంటి సమస్యలు పరిష్కరించుకోవాలని తెలిపారు.

మన్నం రమణయ్యను అభినందించిన చంద్రబాబు

విశాలాంధ్ర-పామూరు : టీడీపీ సోషల్ మీడియా యాప్‌ను సమర్థవంతంగా ఉపయోగిస్తూ ఎప్పటికప్పుడు పార్టీ కార్యక్రమాలను యాప్ ద్వారా ప్రజలకు చేరవేస్తున్న మన్నం రమణయ్యను టీడీపీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందిస్తూ లేఖను పంపారు. మండలంలోని కంబాలదిన్నె గ్రామానికి చెందిన మన్నం రమణయ్య తెలుగుదేశం పార్టీకి సంబంధించిన సమాచారాన్ని రాష్ట్రంలో జరుగుతున్న అధికార పార్టీ అన్యాయాలను ప్రజలకు చేరా వెయ్యలా చేస్తూ పదివేల పాయింట్లు సాధించడం పట్ల చంద్రబాబు అభినందనలు పంపారు. రానున్న ఎన్నికలలో కనిగిరి ఎమ్మెల్యేగా పోటీ చేయుచున్న డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గెలుపు కోసం తాను అహర్నిశలు శ్రమించి విజయానికి కృషి చేస్తానని రమణయ్య తెలిపారు.

యువతకు మంచి అవకాశం 'ఆడుదాం ఆంధ్ర'

విశాలాంధ్ర-కనిగిరి : ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకొని రావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా సంబరాలు నిర్వహించడం అభినందించే విషయమని కనిగిరి మున్సిపల్ కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు శనివారం అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఆడుదాం ఆంధ్ర వంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టలేదని 15 ఏళ్ల వయసు పైబడిన అందరూ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాట్మెంటన్ క్రీడా పోటీలు నిర్వహించి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయడం వైసిపి ప్రభుత్వం లక్ష్యమన్నారు. గ్రామ, వార్డు, సచివాలయ, మండల, నియోజకవర్గం, జిల్లా, రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహించి యువతకు మంచి అవకాశం కల్పించడం అభినందించే విషయం అన్నారు. యువత క్రీడల్లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

రంగసాయి యాదవ్

తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : బాపట్ల జిల్లా బర్తిపూడిలో ఎన్టీఆర్ విగ్రహం ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం జరిగిందని తెలుగు జాతి గర్వించే నాయకుని విగ్రహం ధ్వంసం చేయడం పైశాచిక ఆనందాన్ని పొందడమేనని ఎన్టీఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని టీడీపీ రాష్ట్ర తెలుగు యువత ముప్పా రంగసాయి యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ అందరి వాడు పేదల పెన్నిధి కూడు, గుడ్డ, గూడు పేదలకు అందించిన మహాను భావుడు నందమూరి తారక రామారావు అని తెలిపారు. సినిమా చరిత్రలో రాజకీయ చరిత్రలో ఒక చరిత్రను సృష్టించిన వారు ఎన్టీఆర్ అని తెలిపారు. ప్రపంచ దను మూలల చాటి చెప్పిన, ఎప్పటికీ తిరుగులేని చరిత్ర కలిగిన మహానుభావుడు ఆయన విగ్రహాన్ని ధ్వంసం చేయడం పూర్తిగా ఖండిస్తున్నామని ఆ వ్యక్తులని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతిరెడ్డి కోరారు.

అంతర్జాతీయ ప్రతిభావంతుల దినోత్సవం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : స్థానిక హైస్కూల్ ఆర్డిటి ఆడిటోరియంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐడి సెంటర్ డైరెక్టర్ జులేఖ మేడం, పుష్పలత మేడం, ఐడి సెంటర్ మేనేజర్ నరసింహులు, సుధీర్ రెడ్డి, శంకర్ రెడ్డి మెడికల్ ఆఫీసర్, భాష సార్ పాల్గొనడం జరిగింది. ఏరియా టీమ్ లీడర్ వేమయ్య అధ్యక్షతన వహించి ముందుగా ర్యాలీ నిర్వహించి ఫాదర్ గురించి ఫెర్రర్‌కి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జులేఖ మాట్లాడుతూ సమా జంలో దివ్యాంగులు వికలాంగులతో సమానంగా అభివృద్ధి చెందాలని, ఆర్డిటి సంస్థ ప్రత్యేకంగా మానసిక, మూగ చెవిటి వికలాంగుల కోసం ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ స్థాయిలో పిల్లల్ని ఎవరైనా ఉన్నట్లయితే సెంటర్‌ను సాంప్రదించాలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఆర్ డి పుష్పలత మేడం మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులందరూ గౌరవంగా బ్రతకాలని, ప్రతి ఒక్కరిలో మార్పు కావాలనిసమాజంలో అందరు సమానమని తెలిపారు.

వికసిత్ భారత్ కార్యక్రమంతో ప్రజలకు అవగాహన

ప్రముఖులను సన్మానిస్తున్న దృశ్యం

విశాలాంధ్ర-తాళ్లూరు : వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్ అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరు పంచాయతీ పరిధిలో శనివారం సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్ అధ్యక్షతన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్ మాట్లా డుతూ రైతు లకు, మహిళలకు, నిరుపేద వర్గాల అభివృద్ధికి ప్రభు త్వాలు చేస్తున్న పథకాలపై అవగాహన కలిగిం చారు. ఎంపీడీవోకే యోగ కీర్తి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడా పలు పథకాలను అమలు చేస్తూ పేదల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పనులు, డోక్రా మహిళలకు ఆర్థిక సహాయం, పీఎం కిసాన్ పథకం, గృహిణులకు వంట గ్యాస్ తదితర పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుందని ఆమె వివరించారు. ఈ సందర్భంగా పలు విభాగాలలో సేవలందించిన మహిళలు, రైతులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం దేశభక్తి గీతాలతో కూడిన నృత్య ప్రదర్శన బాలికలచే నిర్వహింప చేశారు. గ్రామానికి చెందిన యువకుడు తన సొంత పరిజ్ఞానంతో వ్యవసాయంలో ఉపయోగపడే డ్రోన్ ఏర్పాటు చేసి ప్రదర్శన నిర్వహించారు. తదుపరి బాలికలకు బహుమతి ప్రధానం చేశారు. మండల వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు, ఎంఈఓ జి సుబ్బయ్య ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ షేక్ ఖాదర్ మస్తాన్ బి, కార్యదర్శి, ఏపీఎం, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

పోలీస్ దాస్టికం పై మార్కాపురం సబ్ కలెక్టర్ చే విచారణ జరిపించాలి

- దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లో పోలీస్ దాస్టికానికి గురైన మోజెష్ బలవన్మమరణ ప్రయత్న ఘటన పై మార్కాపురం సబ్ కలెక్టర్ చే విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర డిమాండ్ చేశారు.శనివారం తన కార్యాలయం లో జరిగిన సమావేశంలో నీలం నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్ర హెూమ్ మంత్రి తానేటి వనిత నియోజకవర్గం లో దొమ్మేరు అనే గ్రామం లో బొంత రాజేంద్ర అనే యువకుడు పోలీస్ వేధింపులకు గురై నవంబర్ 14 వ తేదీన ఆత్మహత్య చేసుకున్న ఘటన లో రాష్ట్ర ప్రభుత్వం సిబి సిఐడి విచారణ కు ఆదేశించిందన్నారు. వైసిపి పార్టీ ఫ్లెక్సీల వివాదం లో దళిత యువకుడు ఐనా బొంత రాజేంద్ర ను పోలీస్ స్టేషన్ కు పిలిపించి అగ్రకులాల మెప్పు కోసం పోలీస్ లు వేదించడం తో దళిత హెూమ్ మంత్రి చెప్పిన విడిచి పెట్టకుండా దళితుడినే దమ్మేరు పోలీస్‌లు బలి తీసుకున్నర న్నారు. దళితులకు హెూమ్ ముఖ్య మంత్రి హెూమ్ మంత్రితో పాటు మంత్రి పదవులు ఎన్ని ఇచ్చిన జగన్ పాలనలో దళితులకు సామాజిక న్యాయం పేరట పోలీస్ స్టేషన్లో చావకొడుతున్నారన్నారు .దళిత మంత్రి నియోజకవర్గం లో ఎస్సీ కులానికి చెందిన పోలీస్ అధికారులను నియమించకుండ ఒకే కులానికి చెందిన ఇతర కులాలకు చెందిన యర్రగొండపాలెం సిఐ మారుతి కృష్ణ ఎసై రాజేష్ పుల్లల చెరువు ఎసై శ్రీహరి దోర్నాల ఎసై లను నియమించడం సామాజిక అన్యాయం అన్నారు.దళిత సమస్యల పై గ్రీవెన్ సెల్ నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ యర్రగొండపాలెం దళితుడి పై పోలీస్ దాష్టికం పై ఎందుకు స్పందించలేదన్నారు. జిల్లాలో ఎస్సీ ఎస్టీ ల హక్కులకు భంగం కలిగినపుడు జిల్లా మేజిస్ట్రేట్ గ దళితులు జీవించే హక్కు కొరకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలన్నారు. కౌన్సిలింగ్ పేరుతో యర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ కు ఏసుపోగు మోజెష్ అనే మాదిగ యువకుడిని పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి చిత్ర హింసలు పెట్టి కులం పేరుతో తిట్టి అవమానించి అతని తండ్రి ని కూడా దొంగ పాస్టర్ అంటూ అవమానంచడం తో పోలీస్ అరాచకానికి తట్టుకోలేక పోలీస్ స్టేషన్ ఎదుటే పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య కు ప్రయత్నించి ప్రస్తుతం గుంటూరు లో చికిత్స పొందుతున్నాడన్నారు జిల్లా కలెక్టర్ మరియు ఎస్సీ ఎస్టీ యాక్ట్ చైర్మన్ గ ఏసుపోగు మోజెష్ యర్రగొండపాలెం పోలీస్ ఘటన పై మార్కాపురం సబ్ కలెక్టర్ చే విచారణ జరిపించి యర్రగొండపాలెం సిఐ ఎసై లపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయించాలని రాష్ట్ర ప్రభుత్వానికి వెంటనే నివేదిక పంపించాలని నీలం నాగేంద్ర రావు జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. ఇప్పటికే యర్రగొండపాలెం ఘటన పై జిల్లా ఎస్పీ మల్లికాగార్గ్ మార్కాపురం డిఎస్పీ వీరరాఘవ రెడ్డి ని విచారణ అధికారిగా శనివారం నియమించారు.

ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న ఈదా తదితరులు

విశాలాంధ్ర-ఒంగోలు : ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 76వ జన్మదినోత్సవ వేడుకలను ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఈదా మాట్లాడుతూ సోనియా గాంధీ చేసిన త్యాగాలను కొనియాడారు. అధికారం కోసం వెంపర్లాడే ఈ రోజుల్లో ప్రధానమంత్రి పదవిని సైతం తీసుకోకుండా దెస ప్రయోజనాల కోసం ప్రపంచ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ ని రెండుసార్లు పది సంవత్సరాలు పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ప్రధాన మంత్రిగా చేసిన ఘనత సోనియాకే దక్కిందని వారి కుటుంబంలో ఇందిరా గాంధీ మరియు సోనియా గాంధీ భర్త రాజీవ్ గాంధీ దారుణ హత్యకు గురైన కూడా బెదరకండ దేశ భద్రత కోసం ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి తన ఇద్దరు పిల్లలను కూడా ప్రజల్లోకి పంపి ప్రజాసేవకే అంకితం అవమని పంపించిన ఘనత సోనియా గాంధీకి దక్కుతుందని కావున దేశ భద్రత, అభివృద్ధి దృష్ట్యా కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకువచ్చి వారి కుటుంబ త్యాగాలకు సార్థకత చేకూర్చాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సి సెల్ కో చైర్మన్ ఉద్దండు మల్లికార్జున రావు ,ప్సీ సభ్యులు కొప్పోలు సుబ్బారావు, జిల్లా ఆర్గనైజింగ్ ప్రధానకార్యదర్శి దేవిరెడ్డి ఆదినారాయణరెడ్డి, మండల అధ్యక్షులు తెలగాలపూడి బుజ్జి, పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ ఆశా కిరణాలు ఆషాశ్రీ, కావ్య శ్రీరాం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : బాడ్మింటన్ పోటీల్లో జాతీయ స్థాయిలో విజేతగా నిలిచిన చిన్నారి దండు ఆషాశ్రీ భారత బ్యాడ్మింటన్‌లో ఆశా కిరణంగా వెలుగొందాలని టీటీడీ సభ్యులు, లార్డ్ కృష్ణ బాడ్మింటన్ అకాడమీ ఛైర్మన్ శిద్దా సుధీర్ కుమార్ ఆకాంక్షించారు. ఒంగోలు లార్డ్ కృష్ణ అకాడమీలో శిక్షణ పొందిన పదేళ్ల చిన్నారి దండు అషాశ్రీ , విజయవాడ లో శిక్షణ పొందిన కావ్య శ్రీరాం నవంబర్ 15 నుంచి 18 వరకు జాతీయ బాలికల డబుల్స్ బంగారు పతకం సాధించారు. అలాగే ఆషా శ్రీ బాలికల సింగిల్స్ లో రజిత పతకాన్ని సాధించింది. జాతీయ స్థాయిలో విజేతగా నిలిచిన ఆషాశ్రీ, కావ్య శ్రీరాంలను ఒంగోలులోని లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ కార్యాలయంలో శనివారం సన్మానించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శిద్దా సుధీర్ కుమార్ మాట్లాడుతూ పిన్న వయసులోనే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనడమే కాకుండా అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించడం అభినందనీయమన్నారు. జన్మనిచ్చిన తలిదండ్రులకు చదువు చెప్పిన గురువులకు, పుట్టిన ఊరికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తెస్తున్న చిన్నారిని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నానని చెప్పారు. క్రీడలతో పాటుగా చదువులో కూడా ఇదే పట్టుదల ప్రదర్శించాలని సూచించారు. జిల్లాలోని బ్యాడ్మింటన్ క్రీడాకారులకు తమ అకాడమీ అండగా ఉంటుందని చెప్పారు. తాము స్థాపించిన లార్డ్ కృష్ణ బాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందిన అషా శ్రీ కలకత్తా లో జరిగిన జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించడం ఎంతో సంతోషంగా ఉందని అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి మురళీ కృష్ణ అన్నారు. తమ సంస్థలో 50 మంది పిల్లలు శిక్షణ పొందు, తున్నారని తెలిపారు. బాడ్మింటన్ క్రీడల్లో జాతీయ స్థాయి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ బీ.ఎస్. శశిధర్, ప్రముఖ న్యూరో సర్జన్ కేవి చంద్రశేఖర్ ఆషాశ్రీని అభినందించారు. అనంతరం గోల్డ్ మెడల్ విజేత ఆషా శ్రీ , కావ్య శ్రీరాం లతో పాటుగా బాలుర డబుల్స్ విభాగంలో కే.సుహాస్, కోచ్ అమన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ సెక్రటరీ ఏ పద్మ ప్రియ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ. శశిధర్, ఎం. రఘుబాబు, డి. శ్రీనివాస్, ఏ. కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.